బాలాత్రిపురసుందరి

13656

శ్రీ

బాలాత్రిపుర

శతకము.

ఇది

Bala Tripurasundari Satakam

చింతపట్ల వీరభద్రరావుచే

రచియింపఁబడి ప్రకటింపఁబడియె,

(మొదటికూర్పు 8,00)

శ్రీరామ విలాస ముద్రాక్షరశాల,

పాలకొల్లు. Palakol

1923.

రిజిష్టరు }

వెల

రు 0-2-0.

కృతి.

సీ॥ అర్ధరాత్రంబైన * నతిథులభ్యాగతుల్ ।
వచ్చిననాతిథ్య * మిచ్చిమెచ్చి ।
అడిగినయంతనే * విడువ భక్తితోఁ ।
దమశక్తిఁగొలఁదిని * దానమిచ్చి ।
ఇష్టాన్నసంతృప్తి * నెంతయుఁగావించి ।
ముచ్చటాడుచుఁ బ్రొద్దు * పుచ్చువారు ।
ధర్మంబునాల్గుపా * దంబులనడిచెడి ।
తాటిపాక,వసించు * తావుకాఁగఁ ।

గమ్మకులమున సత్కీర్తిఁ * గన్నవారు ।
ఘనులు బిక్కినవారల్ * దనరువారు ।
నిఖిలసౌభాగ్యసంపదల్ * నివ్వటిల్ల ।
ధరనునిల్చుతమాచంద్ర * తారకముగ ॥

పాలకొల్లు :
శ్రీరామ విలాస ముద్రాక్షరశాల,
పశ్చిమ గోదావరి జిల్లా.

విజ్ఞప్తి.

మాతృభాషాభిమానమున విద్యార్థిగనున్న నాటనుండియు నేవియో కొన్ని పద్యములల్లుచుండు నన్నుం గాంచి ప్రోత్సహించి యీ చిన్న కంద శతకమును వ్రాయించిన మద్గురువరులగు మధ్వశ్రీ చిల్లరిగె యోగానందయ్యపంతులుగారికి నే వందన శతంబులర్పించుచున్నాడను.

నా వ్రాసిన పద్యములకపరిమితానందమును బొంది నన్ను పైకిం దెచ్చు నుద్దేశంబునం దగు ధనసహాయ మొనర్చి యచ్చొత్తించిన మిత్రబృందమున కెంతయు కృతజ్ఞుండను.

కంటకవ్యాళావృతంబైన కేతకీ కుసుమముం గైకొన్న చందంబున గుణగ్రహణపారీణులిందున్న తప్పులను వీడి యొప్పులను మాత్రమే గ్రహించి నాయందు సుహృద్వాత్సల్యముంజూప ప్రార్థించుచు గ్రంథవిస్తర భీతిచే నింతటితో విరమించుచున్నాడను.

ఇట్లు బుధవిధేయుడు,

చింతపట్ల వీరభద్రరావు.

పీఠిక

ఈ గ్రంథకర్త శివకోటి పురనివాసి. ఈయన విద్యార్థిగనుండియు నేఁటియో కొన్ని యల్లి బిల్లి పద్యముల నల్లుచునే యుండెడివారు ఈయన పద్యములను జూచి గురువుగారగు మధ్వశ్రీ చిల్లరిగె యోగానందకవిగారు మందానంద సంకలిత హృదయులై పూఁకు హెచ్చరిక పుట్టునట్లు మెచ్చులనిచ్చుచు, మాతృభాషాభివృద్ధికై తగుశ్రమపడవలయు నని మాటి మాటికి హెచ్చరింపఁ జొచ్చిరి. గురువుగారి మెచ్చరికవలనను, దేవికృపవలనను, వారిపరిశ్రమవలనను, విశేషముగాఁ గాకపోయినను గొంతవఱకైనను వీరు భాషాభివృద్ధిఁ గనిరి.

తమకలిగిన పాండిత్యపు బలిమి కలిమిని వీరిదివఱకుహాస్యరసప్రబోధకంబులైన కొన్ని దండకములనువ్రాసియుండిరి. హైస్కూలు ఫైనలు క్లాసులో నాంగ్లవిద్యార్థిగ నుండుట మాని "సర్వార్థములును అర్థమూలకము" లని యెఱిఁగి ధనార్జనమునకు దిగిరి.

ఇట్లు కొంతకాలము గడచిన వెనుక మిత్రబృందప్రేరితులై తమదేవియగు బాలాత్రిపురసుందరిని స్తుతియించుచు నామెపేరనే 'బాలా శతక' మను నీ చిన్ని కంద శతకము నందముగ రచియించిరి. ఇందలి పద్యములు పండిత పామర జనానందకరము లవునట్లు సులభశైలిని లిఖయింపఁబడియె. ఈశతకము ఏతత్కాలాను గుణము. ఇయ్యది హాస్యరసయుక్తమును నీతిబోధకమునై విరాజిల్లు చుండెను. మాతృభాషయందింకను నభివృద్ధిని గని సర్వజన హృదయానందం బగునట్లుపెక్కు గ్రంథములను విరచించి ప్రజలకు నీతులను బోధించి భక్తిమార్గమును జూపుటకు భగవంతుఁడీకృతికర్తకుఁ జిరాయువు నొసఁగుఁ గాత.

ఇట్లు బుధ విధేయుఁడు,

బిక్కిన సత్యనారాయణమూర్తి.

26-8-25.

శ్రీ

బాలా త్రిపురసుందరీ శతకము

కం॥ శ్రీలలనామణి సద్గుణ
శీలా కరుణాలవాల ♦ చిరసుఖలీలా ।
పాలనఁ జేయుము నిన్నే
వేళను భజియించునన్ను ♦ వేడ్కను బాలా ॥ 1

కం॥ ఓ సరసీరుహలోచన
నీసములిల నెవరుగలరు ♦ నిఖిలార్థంబుల్
వాసము చేయును నీపద
దాసుల గేహంబులందుఁ ♦ దప్పక బాలా ॥ 2

కం॥ ఎందఱో దేవతలుండగ
నందఱిలో నిన్నె కోరి ♦ నాఁడను నాపైఁ
జిందింపుము కరుణారస
బిందువులను మ్రొక్కువాఁడఁ ♦ బ్రేమని బాలా ॥ 3

కం॥ జ్ఞానము లవమని యెఱిఁగియుఁ
బూనికతో నిన్నుఁగూర్చి ♦ పొత్తము వ్రాయం
బూనితి నెటుపూరింతునొ
నేననిమదిఁగుంకుచుంటి ♦ నిత్యము బాలా 4

కం॥ ఏపొత్తముఁ జదువక యే
నీపై శతకంబు వ్రాయ ♦ నేనెంచితిలోఁ

గోపంబూనక దయతోఁ
గాపాడుముఁ వందనంబు ♦ గైకొని బాలా ॥ 5

కం॥ మనమునఁదలఁ చెద వ్యాసుని
ననయమునన్న యనుదిక్క ♦ నాద్యుని భట్టున్ ।
ఘనకాళిదాసు భవభూ
తిని దండిని రామలింగ ♦ ధీరుని బాలా॥ 6

కం॥ గురుబోధలేక తొలుతను
స్థిరబుద్ధిని బోక చాలఁ ♦ జిక్కులు పడునన్ ।
గరుణను యోగానందయ
గురుమణి దరిఁజేర్చి తెలిపెఁ ♦ గోర్కెని బాలా॥ 7

కం॥ పనిలేక తిరుగుసమయం
బున విద్యను నేర్పినాకు ♦ భూరిపథమ్ముఁ జూ
పిన శ్రీయోగానందా
ఖ్యసయఖ్యాతు గురుఁబ్రోవు ♦ మహాత్మా బాలా॥ 8

కం॥ తప్పులు వ్రాసిన మెప్పుగ
నొప్పులుగా దిద్ది యొజ్జ ♦ యోపికతోడన్ ।
దప్పులు లేవురయిందని
చెప్పుచు నుత్సాహ మెసఁగఁ ♦ జేసెను బాలా ॥ 9

కం॥ నిజమసితోఁ చినమనమున
గజవాహనుఁడడ్డువచ్చి ♦ కాదనుచున్నన్
గుజగుజలాడిన జనములు
గజయానా మానఁ జాలఁ ♦ గావుము బాలా॥ 10

కం॥ కన్నులుగానక దుష్టుల
మన్ననలకుఁ జిక్కినేను ♦ మందుఁడనైయే
తెన్నునుగానక యున్నను
నిన్నెప్పుడు మఱువలేదు ♦ నిజముగ బాలా॥ 11

కం॥ ధనమును భార్యయుబలమును
ఘనమౌ మేడలును కీర్తి ♦ కాంతను గోరన్।

వినుమా కౌరితిజననీ।
మనమున నీపాదసేవ ♦ మాత్రమె బాలా॥ 12

కం॥ మనమున దాఁపఁగ నేరను
కనివినియున్నట్టిదానిఁ ♦ గ్రక్కున విడుతున్।
మునుఁగుదునో తేలుదునో।
మును పే నమ్మితి నినునిన్నుఁ ♦ బ్రోవుము బాలా॥ 13

కం॥ ఒరులకు జంకె నొకప్పుడు।
గురువైనను దండ్రియైనఁ ♦ గుత్సితబుద్ధిన్।
దురిత మొనర్చినఁ దప్పుఁ।
మరలింపఁగఁ జూతునన్న ♦ మఱునకు బాలా॥ 14

కం॥ నాలుగు చేతులు గలిగిన।
వేలుపనిను నమ్మియున్న ♦ వేఁడిన పనిముల్
నాలుగ నిత్తువు గదె యిఁక।
నాలుగు లోకముల రక్ష ♦ ణము గని బాలా॥ 15

కం॥ పులి నెక్కిన మాత్రంబునఁ
దలఁచిరి నినుఁ బాపినివని ♦ తల్లిజనముల్।
కలదుర్గుణముల నెంచుట।
యిలమానవ నైజమంచు ♦ నెఱుఁగుము బాలా॥ 16

కం॥ బాలకు బలి కావలెనని।
మాలలు బ్రాహ్మణులు నితరు ♦ మానవకోటుల్।
వేలకు గొఱ్ఱెలఁ జంపఁగ।
జాలింబడ లేదె నీవు ♦ జననీ బాలా॥ 17

కం॥ లావగు నేనుంగునకును।
గోఘ్నునకును జీవమొకైన ♦ గొఱ్ఱెకునైనన్।
జీవంబొక్కటె సుమ్మా।
భావింపగ జీవహింస ♦ పాపము బాలా॥ 18

కం॥ నిజమాడిన నీదినములఁ
గుజనులు కష్టంబులెన్నొ ♦ కూర్చెదరైనన్।

నిజమునుదాఁపఁగ నేరను।
గజగమనా నీవెదిక్కు ♦ కావుము బాలా॥ 19

కం॥ తెలియక చేసినపాపము।
దెలిసియు తానను భవింపఁ ♦ దెల్లమటంచున్।
దెలియని మానవుఁడాతఁడె।
పలుబాములఁ బొందు ♦ ఖడ్గపాణీ బాలా॥ 20

కం॥ కలరా మశూచి జ్వరములు।
కలవ్యాధుల వేమియేని ♦ కనరావు సుమీ।
తలఁచిన నిన్నెప్పుడు మది
విలపించుట నిజముగాదె ♦ వీడిన బాలా॥ 21

కం॥ సంతతి లేదని పుడమిని
జింతింపఁగ నేల నిన్ను భ ♦ జించిన యెడలన్।
సంతతిఁ గూర్తువు తల్లీ
సుంతైనను గల్ల కాదు ♦ సుమ్మీ బాలా॥ 22

కం॥ కలలోనేనియు ననయుత
ములు వేలుపవైన నిన్ను ♦ నెదిరించిన వారూ।
తులువల పొగరణఁగింతువు
పలుమాటలికేల సత్య ♦ వాణీ బాలా 23

కం॥ పూలను బూజించుటయును
పాలలు పందిళ్లు వేస ♦ సంభ్రమ మెసఁగన్।
జోలలు బాడుటెఱుంగను
శీలాననుఁ బ్రోవవమ్మ ♦ చిరముగ బాలా। 24

కం॥ మంత్రములంచును గొందఱు
తంత్రజ్ఞులు పల్కుచుందు్రు ♦ తల్లీ నేనా
యంత్రము లేమియెఱుంగను
మంత్రము నీ స్మరణ దక్క ♦ మానిత బాలా॥ 25

కం॥ కులమందుఁ బెద్దయైనను
గులహీనుండైన నిన్నుఁ ♦ గొలిచిన యెడలన్।

గలకాలం బిహపరముల
వెలలేని సుఖంబులందు ♦ వేడ్కను బాలా॥ 26

కం॥ ధనికైనఁ బేదయైనను
నినుఁదలఁచిన మాత్రముననె ♦ నిత్యానందం
బునుబొందు నీదుశక్తిని
వినుతింపఁగ నేరికైన ♦ విశదమె బాలా॥ 27

కం॥ నీమూర్తిఁ గాంచినంతనె
పామరులును బ్రాజ్ఞులు నుతివందనమిడుచుండ్రు।
శ్రీమతి కాపుమటంచును
తామతి భయమందు చుండ్రు ♦ తల్లీ బాలా॥ 28

కం॥ ధనమదమున జనములు నినుఁ
గనఁజాలక కుమతులగుచు ♦ గర్వాంధులనై
మనకంటె ఘనులు లేరని
మనమందుఁ దలఁతురమ్మ ♦ మానిని బాలా॥ 29

కం॥ సంపద దినముల మనుజుని
సొంపుగస్తుతి యొనర్చుచుండ్రు ♦ సోదరులితరుల్।
సంపద పోయిన నాతని
కొంపను జూడంగ నైనఁ ♦ గోరరు బాలా॥ 30

కం॥ డబ్బున్న బాలకుండే
యుబ్బును సంతోషమెసఁగ ♦ నుత్తది యన్నన్॥
బొబ్బలు వెట్టుచు నేడ్చును
డబ్బు మహత్త్వంబు నెన్నఁ ♦ దరమే బాలా॥ 31

కం॥ ధనమే వైరము దెచ్చును
ధనమే బాంధవ్యములను ♦ దగ్ధమొనర్చున్।
ధనమే దుఃఖము గూర్చును
ధనమే మరణంబుఁ దెచ్చు ♦ ధాత్రిఁ బాలా॥ 32

కం॥ సిరియున్న వారియింటను
జరిగిన దోషంబులెన్న ♦ జడియుదురదియే।

నిజు పేదయింటజరిగినఁ
దరమే లోకంబు కట్టఁ ♦ దల్లీ బాలా॥ 33

కం॥ కలయింటి క్రోత్రి సైనను
వలసిన ధనరాసులియ్యఁ ♦ బరిణయ మాడం।
దలఁతురు సుందరియైనను
దలఁపరు నిజు పేదయైనఁ ♦ దల్లీ బాలా॥ 34

కం॥ ధనమున్నఁ దిరుటకన్నను
దనయులు గలుగుటలుసున్న ♦ ధనహీనుండై।
తనత్తుత్తుఁ దీర్పఁజాలని
జననకు సంతానమెన్నఁ ♦ జాలము బాలా॥ 35

కం॥ అడవులలోఁ బడి పెక్కుగు
నిడుమలఁ బడితపముసేయు ♦ నింకిది యేలా।
కడజాతి వానికైనను
నిడుదువు నినుఁగొల్వమోక్ష ♦ మియ్యల బాలా॥ 36

కం॥ మాయయుమర్మం బెఱుఁగక
పోయిన మనుజుండు వృద్ధిఁ ♦ బొందును మహిలో।
వేయేల మోసకానికి
నాయువు క్షీణించునమ్మ ♦ మమ్మా బాలా॥ 37

కం॥ తినఁగూడు లేకపోయిన
ఘనమగు దుస్తులనుదాల్చి ♦ గరువముతోడన్।
మనుజులు గొందఱుసుజనులఁ
గనిగేలి యొనర్తురమ్మ ♦ కంటే బాలా॥ 38

కం॥ సుగుణుండు తొల్తఁగష్టము
నగుబాట్లను బొందుచున్న ♦ నమ్మమతండే।
తగుమర్యాదను బొందును
సుగుణాకర నిన్నుఁదలఁపఁ ♦ జూవే బాలా॥ 39

కం॥ కులవృత్తులు నశియించెను
గలికాల మహత్త్వమునను ♦ గఱవులు హెచ్చెన్।

ఇలభారం బెక్కుడుగాఁ
బలురోగము లెక్కువయ్యెఁ ♦ బ్రజలకు బాలా! 40

కం॥ బాపలు వేదముమానియు
పాపంబను భీతిమాని ♦ పానముసేయన్।
జూపరులు గేలిసేయఁగఁ
దోపుల జూదంబులాడఁ ♦ దొడఁగిరి బాలా! 41

కం॥ రాజుల క్షాత్రముపోయెను
గాజులు దొడిగించుకొనిరి ♦ కాముకులెల్లన్।
మోజుగ మీసలుదున్నుచు
వాజులపై సానివాడఁ ♦ బట్టిరి బాలా॥ 42

కం॥ కోమట్లు చెప్పులమ్ముచు
నేమమ్మును వీడి త్రాగ ♦ నేర్చిరి గాటుపైఁ
దా మును వృత్తిని బూనిరి
నీమహిమల్ దెలియలేక ♦ నిజముగ బాలా॥ 43

కం॥ వ్యవసాయంబున లాభము
లవమైనను లేదటంచు ♦ లఘుమతులగుచున్।
నవనాగరకులు కాఁపులు
కువలయుచక్రంబునేలఁ ♦ గోరిరి బాలా॥ 44

కం॥ కూలిపని సేయఁదప్పని
మాలలు నీడిగలు తీరు ♦ మానము సలుపన్।
లీలం బూనిరితామే
పాలన కర్తలమటంచు ♦ వసుధను బాలా॥ 45

కం॥ మంగలి మాంత్రికుఁడయ్యెను
సంగీతధురీణులైరి ♦ సాలెకులస్థుల్।
పొంగుచు దేవాంగులు పం
చాంగపు భూదేవులైరి ♦ జననీ బాలా॥ 46

కం॥ భారత దేశంబిదియని
నోరారఁగఁ బలుకనింక ♦ నోచముజననీ

ఘూరులు మడియఁగ భీరులు
ధీరులతుని శిరముఁ లెత్త ♦ దేవీబాలా॥ 47
క॥ వసుగులు సానులమరగిరి
జడదారులు కల్లుద్రాగిన ♦ సమకట్టిరిలన్।
అడిగినగృహస్థుఁడన్నము
పిడికెఁడుఁబెట్టంగఁబోఁడు ♦ వింటేబాల॥ 48
క॥ కాయము సతితాపాయము
నాయువు క్షణభంగురంబె ♦ యవ్వఁగాతెలఁకన్।
వేయేలకీర్తియొక్కటె
మాయక కలకాలముండు ♦ మహిలో బాలా॥ 49
క॥ భర్తలు తమ్ముంజూడక
నర్తనసతుల గృహములను ♦ నమ్మిసఖులై।
వర్తింపఁ గాంచిమిక్కిలి
యార్తిం బడియున్నవార ♦ లతివలు బాలా॥ 50
క॥ కులసతులు కొప్పుకాటుక
తిలకంబును మోటటంచుఁ ♦ దెలిసినవారై
ఇలదొరసానుల రీతిని
వెలయుచు నున్నారుచూడు ♦ వేఁడెద బాలా॥ 51
క॥ అవయవములు పయికగపడ
లవమైనను సిగ్గులేక ♦ లండన్డ్రస్।
నవురొప్పఁ గట్టస్త్రీలకు
నవనాగరికతయె కట్ట ♦ నయవిధి బాలా॥ 52
క॥ కులటల నమ్మఁగరాదను
పలుకొక్కటి సకలజనులు ♦ వాడుదురైనన్।
కులసతుల పీడితిరిగెడి
కలుషాత్ముల లెక్కపెట్టఁ ♦ గలమే బాలా॥ 53
క॥ ఎంతటి బలియుండైనను
ఇంతుల దరినోడలుమఱచు ♦ నెల్లవిధములన్।

కాంతాకుచయుగళ స్తని
ఇంతని చెప్పంగనలవి ♦ యేధర బాలా॥ 54
కం॥ బంగారు బొమ్మమైనఁగ్రొ
వాంగేక్షణలఁ బఱపికడుఁ ♦ బరఁగెడిమదమా।
తంగగ[illegible]మన యేమైనను
అంగనలను నమ్మపోని ♦ యగుఁజుమి బాలా। 55
కం॥ తనకంటె ఘనుఁడు లేఁడని
మనుజుఁడు దిరుగంగరాదు ♦ మహిలో నెపుడున్।
వినయమునఁ దిరుగునాతని
ఘనుఁడని వచియింత్రుబుధులు ♦ కాదే బాలా॥ 56
కం॥ ఉన్నంతలోనె ప్రేముడి
మన్ననతో బీదసాద ♦ మానవులకుఁదా।
మన్నమొ వస్త్రమొయిచ్చుట
కన్నను సుఖమేదికనము ♦ కాదే బాలా॥ 57
కం॥ పరకాంతలఁ దల్లులవలె
పరధనముస్వోషమువోలె ♦ భావించినయా।
పురుషుండిహపరములలో
స్థిరసౌఖ్యము లందుమాట ♦ సిద్ధము బాలా। 58
కం॥ తనకాంత సుతులు హితులును
తనద్రవ్యము నిల్లుపొలము ♦ తమ్ములు నితరుల్।
వెనువెంట రారుసుమ్మీ
మునుచేసిన యీవితప్పఁ ♦ బుషమిని బాలా॥ 59
కం॥ తనమదికిఁ దోఁచదెప్పుడు
వినవొల్లఁడు హితులమాట ♦ పేదలఁగనితా।
ననవరతము నవ్వుటను
ర్జనునకు నైజంబులివ్వి ♦ జననీ బాలా॥ 60
కం॥ మనమునఁ దలఁచునదొక్కటి
కనువారికిఁ జెప్పునొకటి ♦ కావించునుదా।

సనయము సింతొక్కటి దు
ర్జనునకు నైజంబులివ్వి ♦ జననీ బాలా॥ 61

కం॥ తనసుఖము గోరునెప్పుడు
మనమున దుఃఖించుఁబరుని ♦ మంచినిగనినన్।
బనిలేక తిట్టునోరుదు
ర్జనునకు నైజంబులివ్వి ♦ జననీ బాలా॥ 62

కం॥ దురితము చేయకుమాయని
పరునకు బోధింపఁగపటి ♦ బహుకష్టములన్।
భరియించుఁ దానుమాత్రము
నుఱువఁడు పాపంబుఁజేయ ♦ మదిలో బాలా॥ 63

కం॥ తెగఁద్రాగి సారెలింగ్లను
బగలనియు రేయియనక ♦ పడియుండెదరు॥
యసనిశి శూరులెధరలోఁ
దగనేలఁ దీర్చంగదోరలు ♦ తల్లీ బాలా॥ 64

కం॥ పలుకులఁ దేనియలొలుకఁగ
వెలిపుచ్చుచుఁ బైకిలోన ♦ విషపూరితులై॥
మెలఁగెడి కుటిలాత్ములె యీ
కలికాలము నందుఁగీర్తి ♦ గాంచుట బాలా॥ 65

కం॥ కలధనమంతయు భువిలో
పలఁబూడిచి పెట్టిదాన ♦ పరులనుటంపన్।
మెలఁగెడి లోభులెతలఁపగఁ
గలికాలము లోనదాన ♦ కర్ణులు బాలా॥ 66

కం॥ అరిషడ్వర్గము వీడక
ధరలో రామేశ్వరమును ♦ దక్షిణకాశీ।
పురమును శ్రీశైలంబును
దిరిగిన ఫలమేమిచెపుమి ♦ దేవీ బాలా॥ 67

కం॥ తనకంటె లోకునైనను
మనుజుఁడు బాధించుఁబరుని ♦ మహిలో నెపుడున్।

శునకము పిల్లిని జంపును
గనఁగా మార్జాలమెలుకఁ ◆ గని యమను బాలా॥ 67

కం॥ చక్షుస్ఫుట జ్ఞానముకొఱకని
హృదయంబునఁ దలప లేక ◆ యెల్లిదమునకై।
పదిరాళ్ళ నొకకైనవ
సుధనాతనిఁ బట్టలేము ◆ సుమ్మీ బా॥ 69

కం॥ మేముద్యోగస్థులమని
తామస మూనుదురుచాలఁ ◆ దలఁపఁగ మదిలోఁ।
దాముసు బ్రజలకు సేవకు
లైమనుటలు దెలియ లేక ◆ సహిస్మా బాలా॥ 70

కం॥ మెట్టుక్క నార సుంమును
పట్టెఁదనం బూనితిరుగు ◆ బేలలకెక బా।
పొట్టకుఁ దినుటకున్నను
కట్టుట కొకగుడ్డలేదు ◆ గదపే బా॥ 71

కం॥ ఓటుల నిచ్చెద మన్నను
మాటలఁ గూర్చెద మటన్న ◆ మంద బుప్పారకే।
బోటులఁ దార్చెదమన్నను
గూటికి నుద్యోగమబ్బుఁ ◆ గుమతికి బాలా॥ 72

కం॥ వేషము దాల్చినబూడిద
పూసికొనున్ మేనినిండ ◆ బుద్ధికుఃలతిన్।
వాసము సేయునుమఠమున
నాసను వీడంగలేఁడు ◆ యతిగాడు బాలా॥ 73

కం॥ నిజముగ యతి యేమైనను
భజియించును నీదుపాద ◆ పద్మము లెపుడున్।
త్యజియించుఁ బురసివాసము
భుజియించును గందమూల ◆ ఫలనే బాలా॥ 74

కం॥ ఏమియు నేర్వని పురుషుఁడె
భూమిని నాకంబెఘునఁడు ◆ పొడఁగానఁడనున్।

దామసమానక పూష్ణుడు
సామమునను తిరుగుచుండు ♦ జననీ బాలా॥ 75

కం॥ కోర్టులు నెక్కవయద్యో
పోర్టులు నధికంబు కాఁగఁ ♦ బోగరణఁగింపన్॥
పార్టీలఁదోఁచి గుట్టవు
పార్టులఁ బ్రీకర్లు వెడల ♦ సాఁగిరి బాలా॥ 76

కం॥ మూటలు లాగుట నేర్పుగ
మాటాడుట మేడలందు ♦ మసలుట తాఁపఁ
బూటకము లాడ నేర్పుట
సాటిగద వకీలుపదువు ♦ సానికి బాలా॥ 77

కం॥ వంగి నమస్కృతులిడి యు
పొంగఁగ దేహంబుపల్కి ♦ పుడమిని వెనుకన్।
వెంగలి నామముఁబెట్టెడి
దొంగల నమ్మంగఁగల్గు ♦ ద్రోహము బాలా॥ 78

కం॥ కన్నులు చికిలించుచుఁ దా
మిన్నూడి పడంగఁజూచి ♦ మిక్కిలిదయతో।
నెన్నియొ నీతులఁ దెల్పెడి
కన్నపు దొంగలనునమ్మఁ ♦ గష్టము బాలా॥ 79

కం॥ తనయుఁడు దలఁపఁగ నెంతటి
జనకంటకుఁడైన మిగుల ♦ జపలుండైనన్।
కని ప్రేమింతురు జననీ
జనకుల వాత్సల్యమెన్నఁ ♦ జాలము బాలా॥ 80

కం॥ తినఁ గూడు లేక వీధులఁ
బనిపాటులు లేక తిరుగు ♦ పట్టికిఁగూడన్।
తనుమాని తిండిపెట్టెడి
జననిత్రి ప్రియంబు నెన్న ♦ శక్యము బాలా॥ 81

కం॥ తనజాగ్రత్తను నుండక
తనయులు తనయులనుచు దన్ను ♦ దరిఁ జేర్తురటుల।

తనయము వర్తించెడి యా
మనుజుఁడు దుఃఖంబుఁబొందు ♦ మహిలో బాలా॥ 82

కం॥ జవ్వన మందుండబ్బుం
గవ్వలుగా మార్చిపెట్ట ♦ గాదిలిసుతుఁడే।
నవ్వఁగఁ దనుఁగనితండ్రికి
నువ్వుం బెట్టంగమిగులఁ ♦ బొగులుఁగా బాలా॥ 83

కం॥ గురువులు బదులనుబోధన
మఱచిరి ధనకాంక్షచేన ♦ మంచిమనీషన్।
ధరలో శిష్యులవిత్తము
హరియింపం దొడఁగినార ♦ లమ్మా బాలా॥ 84

కం॥ అడిగిన ప్రశ్నకుఁ గోపము
వడకుక వివరించి తెల్పు ♦ పంతులె తెలపన్।
బుడమిని శాశ్వతకీర్తిని
బడయును జేరాసయున్నఁ ♦ బాడగు బాలా॥ 85

కం॥ తనతనయులఁ బోలిక మది
దనయము పెటబాలకులను నలరించినరా।
ఘనుఁడే భువిలో సద్గురుఁ
డనశాశ్వత కీర్తిఁబొందు ♦ నమ్మా బాలా॥ 86

కం॥ చెంపలు గడ్డమునరసిన
చింపిరితల వానిఁదెచ్చి ♦ చిఱుపాపకుఁదా।
యింపుగఁ బెండిలిసేయఁగ
దాంపత్యంబెట్లు నిల్చుఁ ♦ దల్లీ బాలా॥ 87

కం॥ పుట్టిని దామొక ముసలికిఁ
గట్టుచు సౌభాగ్యమున్నఁ ♦ గాపురమునకే।
పుట్టునఁ జిక్కులు రావను
నట్టిన బాధములు గతుల ♦ నందరు బాలా॥ 88

కం॥ కతిసతుల మాటగలసిన
నతిదారిద్ర్యంబుచేత ♦ నలుగుచునున్నన్।

వెలలు బొందక వారలు
మితిలేని సుఖంబుగాంతురి ♦ మేదిని బాలా॥ 89

కం॥ లోపాలోపము లెన్నక
నాపనిగాఁ బెట్టుకొంటి ♦ నయముగఁగావన్
గోపం బూనక నీదయ
చూపుము ప్రేమ దను ద్రిపుర ♦ సుందరి బాలా॥ 90

కం॥ జననీజనకుల గుణములు
తనయులకుం గల్గుచుండు ♦ ధర్మముగానన్।
తనయుని క్షేమముగోరిన
జనకులు సద్వృత్తినుండు ♦ చనుఁజుమి బాలా॥ 91

కం॥ తనసంపాదన యందును
తనవ్రాసిన గ్రంథమందుఁ ♦ దనయుఁడియందున్।
తనభార్య సొగసునందును
మనుజునకుం బ్రీతిమెండు ♦ మహిలో బాలా॥ 92

కం॥ అప్పుగొని పిండివంటలు
గొప్పకుఁ దినితీర్పలేక ♦ కొందుటకంటెన్।
ఎప్పుడు నొప్పుగఁజెప్పెడు
చప్పని గంజైనచాల ♦ సౌఖ్యము బాలా॥ 93

నిం॥ కాలము సరిపోయినచో
వేలకువేల్ ధర్మములను ♦ వెచ్చించెడి భూ।
పాలకు నైననుజననీ
కాలుఁడు నిలనీఁడుగాదె ♦ క్షోణిస్థలి బాలా॥ 94

కం॥ ఇతరము లేలాసత్య
వ్రతమే యిహపరములందు ♦ రమణీయంబై।
మితిలేని సౌఖ్యమిడునని
శ్రుతులెల్లను సాక్ష్యమిచ్చుఁ ♦ జూవే బాలా॥ 95

కం॥ శృంగార వనముకన్నను
సంగీతము కన్నగంధ ♦ సారముకన్నన్।

కరగారు కన్న సజ్జన
సాంగత్యం బిచ్చు చాల ♦ సౌఖ్యము బాలా॥ 96

కం॥ రోగికినూలెన జనునకు
భోగము దానికిఁ ద్రాగుఁ ♦ బోతునకు మత్తిక్।
దాఁగకు నాలోచింపక
పొంగుచు స్థలమిాయమోస ♦ పోదురు బాలా॥ 97

కం॥ నాపేరు వీరభద్రుఁడు
నీపేరను శతక మొకటి ♦ నిశ్చలబుద్ధిన్।
ఓపిన కాలఁదినివ్రాసితిఁ
గాపాడుము దానినీవు ♦ గైకొని బాలా॥ 98

కం॥ సిరులిచ్చు నక్షయాబ్దము
పరఁగెడి శ్రావణమునశుక్ల ♦ పక్షమునందున్।
స్థిరవాసరమున దీనిని
బరిపూర్తి నొనర్చినాడఁ ♦ భక్తుఁడ బాలా॥ 99

కం॥ మంగళ మమ్మా జననీ
అంగీకృత భక్తకోటి ♦ యభ్యుదయదయా।
సాగరవిల సచ్చరిత కృ
పాంగేక్షణ కరుణఁజూడు ♦ భక్తుఁడ బాలా॥ 100

బాల త్రిపుర సుందరి శతకము

సమాప్తము

బాలత్రిపురసుందరి